ఉత్తమ సేవలకు గౌరవం



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రజలకు అనుసంధానంగా ఉండి ఉత్తమమైన సేవలందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడైనా గౌరవించబడతారని సీఐ తోట భూపతి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారుల చేతుల మీదుగా కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న డి.కుమార్ అందుకున్నారు. శనివారం సీఐతో పాటు ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడైనా న్యాయంగా నిబద్ధతతో ఉద్యోగం చేస్తే ప్రజల నుంచి మద్దతు, ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుతాయన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు నర్సింలు, రఫీక్, ఏఎస్ఐలు రెహమాన్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం 29 జనవరి 2023

శారుల్లా బాబా ఉర్సులో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి రాజిరెడ్డి

నవ తెలంగాణ-హత్నూర

మండల కేంద్రమైన హత్నూరలో శారుల్లా బాబా ఉర్సు ఉత్సవాల్లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తి శ్రద్ధలతో ప్రతి సంవత్సరం ఉర్సు ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎంఏ హకీమ్, పార్టీ మండల అధ్యక్షులు కిష్టయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రియాజ్ అలీ, ఎన్ఎస్‌యూఐ మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మణిదీప్, హరీష్, మైపాల్, అల్తాఫ్, సజ్జత్ అలీ తదితరులు పాల్గొన్నారు.



పెద్దమ్మతల్లి వేడుకల్లో మంత్రి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో జరుగుతున్న పెద్దమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో శనివారం సాయంత్రం మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ సవిత ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు, ముదిరాజ్ కులస్తులు మంత్రి హరీష్ రావుకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ సంతోష్, పిఎసిఎస్ చైర్మన్ తిరుపతి నాయకులు ఫయాజ్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మండలం కంబాలపల్లి గ్రామంలోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం మునిపల్లి రామకృష్ణ రూ.50 వేల విరాళం అందజేశారు. చెక్కును ఆలయ అభివృద్ధి నిర్వాహకులు పెద్ద గొల్ల మల్లేశంకు అందజేశారు. కార్యక్రమంలో గురుస్వామి సుధాకర్ స్వామి, నల్ల జయరాములు గౌడ్, పూజారులు గుజ్జర్ లక్ష్మణ్, జగదీశ్వర్ స్వామి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండలంలోని ముబారస్‌పూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చేగుంట రాజుగౌడ్ కుటుంబాన్ని గ్రామస్తులు రాజా గౌడ్ పరామర్శించారు. గ్రామస్తులు రూ.80 వేలు జమ చేసి శనివారం గ్రామ పెద్దల సమక్షంలో ఆ కుటుంబానికి అందజేశారు. సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ తిరుపతి. ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మణ్ బోటుక రామచంద్రం జక్కుల కిష్టయ్య, టీచర్ నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అందరికీ ఉపాధి పనులు కల్పించాలి



నవ తెలంగాణ-నారాయణఖేడ్

అందరికీ ఉపాధి పనులు కల్పించాలని డీఎల్‌పీవో సురేందర్ అన్నారు. శనివారం ఖేడ్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, కార్యదర్శులకు కంప్యూటర్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ తనయుడు రమేష్ మోహన్, జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి హత్య



నవతెలంగాణ-మునిపల్లి

యువకుడు హత్యకు గురైన సంఘటన మండలంలోని బుదేరాలో శనివారం తెల్లవారుజామున జరిగింది. మండలంలోని బుదేరా గ్రామానికి చెందిన కోలుకుంద కోమురయ్య(37)ను గుర్తు పట్టకుండా నిందితులు నిప్పంటించి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సంగారెడ్డి డీఎస్పీ రవీందర్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. జాగిలాలతో చేరుకొని క్షుణ్ణంగా పరిశీలించారు. నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. మృతుని తండ్రి కోలుకుంద కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ -హుస్నాబాద్



హుస్నాబాద్ మండలం బంజరుపల్లీ గ్రామానికి చెందిన బింగి శ్రీనివాస్(42) గత సంవత్సరం నవంబర్ 29న పాముకాటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని బీజేపీ నాయకులు శనివారం పరామర్శించారు. బీజేపీ నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి(జెఎస్ఆర్) మాట్లాడుతూ బింగి శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బీజేపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సారూ..స్నాక్స్

- పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- ఉదయం నుంచి సాయంత్రం వరకు స్కూల్లో..
- ఆకలితో విద్యార్థుల చదువులు
- ప్రభుత్వం స్నాక్స్ పెటించాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'సారూ..! బడికి పొద్దున పోయి రాత్రిదాక చదువుతున్నం. ఆకలితో కడుపులు నకనకలాడుతున్నయి. ఇంటికెళ్లి తినే టైం లేదు. బడిలోనే మాకు ఏదైన స్నాక్స్ పెట్టండి' ఇదీ..! పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు పుస్తకాలతో కుస్తీ పడుతున్న విద్యార్థులు ఆవేదన. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠశాలలోనే ఉదయం, సాయంత్రం పూట బడి వేళల కంటే అదనపు సమయం ఉంటున్నారు. ఆకలి తీర్చేందుకు ఏదైన స్నాక్స్ ఇప్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

కరోనా చదువులు పోయాయి. పరీక్షలు రాయక పోయినా పాస్ చేశారు. ఈ విద్యా సంవత్సరం అలా కాదు. పూర్తి సెలబస్ చదవాలి. ఎఫ్ఏ పరీక్షలతో పాటు వార్షిక పరీక్షల్లో కూడా వంద శాతం సెలబస్‌కు సంబంధించిన ప్రశ్నలివ్వబడతాయని ప్రకటించారు. అందుకే ఈ ఏడాది విద్యాశాఖ విద్యార్థుల ఉత్తీర్ణతపై దృష్టి సారించింది. ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ 100 శాతం ఉత్తీర్ణత సాధించాలనే పట్టుదలతో విద్యా బోధన కొనసాగుతుంది. వార్షిక పరీక్షలు సమీపిస్తుండడంతో టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. అర్థం కాని సబెక్టుల్ని బోధించడం, పరీక్షలకు ప్రిపరేషన్ చేయడం, మారిన పరీక్షా విధానాన్ని అర్థం చేయించడం కోసం అదనపు సమయం బడిలోనే ఉండాల్సి వస్తుంది. సంగారెడ్డి జిల్లాలో 203 ఉన్నత పాఠశాలున్నాయి. వీటిల్లో ఏడాది పదో తరగతి వార్షిక పరీక్షలకు 12100 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. గతేడాది కంటే ఉత్తీర్ణత శాతం పెంచేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. మెదక్ జిల్లాల్లో 242 ఉన్నత పాఠశాలలున్నాయి. ఈ సారి 12500 మంది వరకు పరీక్షలకు హాజరుకానున్నారు. గతేడాది ఈ జిల్లాలో 11395 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 91.41 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో మెదక్ జిల్లా 11వ స్థానంలో నిలిచింది. ఈ సారి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణతో తరగతులు నిర్వహిస్తున్నారు. సిద్దిపేట జిల్లాలోనూ 13 వేల మంది వరకు విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.



ప్రత్యేక కార్యాచరణ

పదో తరగతి పరీక్షల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలనే పట్టుదలతో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోనూ విద్యా శాఖ ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళుతున్నాయి. ప్రతి రోజూ ఉదయం 8.30-9.30 గంటలు, సాయంత్రం 4.05-5.15 గంటల వరకు పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. స్కూల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారు. అయినా ఉదయం, సాయంత్రం పూట ఆకలితో అలమటిస్తున్నారు. పొద్దున ఇంటి వద్ద ఆడావుడిగా తయారై వస్తున్న విద్యార్థులు తినితినకనే స్కూల్‌కు వస్తున్నారు. మధ్యాహ్నం భోజనం తర్వాత సాయంత్రం 5.15 గంటలకు క్లాసులు పూర్తయ్యాక ఇంటికెళ్లే సరికి 6 ఆవుతోంది. ఆ మధ్య సమయంలో ఏమీ తినకపోవడంతో విద్యార్థులు అర్థాకలితోనే చదువుల్ని కొనసాగిస్తున్నారు.

స్నాక్స్ పెడితే బాగుంటది

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున స్నాక్స్ పెట్టించాలని కోరుతున్నారు. గతంలో రెండేళ్ల పాటు స్నాక్స్ ఇచ్చారు. ఆ తర్వాత కరోనా వల్ల తరగతులు జరగలేదు. ఈ ఏడాది పూర్తిస్థాయిలో క్లాసులు నడుస్తున్నాయి. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక షెడ్యూల్‌లో తరగతులు నిర్వహిస్తున్నారు. పటాన్‌చెరు, జిన్నారం, హత్నూర, మనోహరబాద్, సిద్దిపే, గజ్వేల్, మెదక్, జహీరాబాద్, ఇతర ప్రాంతాల్లో కంపెనీలున్నాయి. కంపెనీల ద్వారా పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ పెట్టించేందుకు స్కూల్ హెడ్‌మాస్టర్లు, ఎంఈఓలు, డీఈఓలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలి. అలాగే దాతల్ని గుర్తించి వారి ద్వారా కూడా స్నాక్స్ పెట్టేందుకు అవకాశముంది.

అల్పాహారం అందించేందుకు ప్రయత్నం



విద్యార్థులకు అల్పాహారం అందించాలనే అభిప్రాయముంది. ఇట్టి విషయాన్ని ఉపాధ్యాయులు మా దృష్టికి తెచ్చారు. ఇప్పటికే కొన్ని స్కూల్స్‌లో దాతలు, కంపెనీల ద్వారా పెట్టిస్తున్నారు. అన్ని స్కూల్స్‌లో అలా పెట్టించేందుకు ప్రయత్నాలు చేస్తాం. స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకొస్తే విద్యార్థులకు ఉపయోగపడుద్ది.

- రాజేశ్, సంగారెడ్డి డీఈఓ

ప్రభుత్వమే స్నాక్స్ పెట్టాలి: సంతోష్, మెదక్ జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం బాధ్యత తీసుకుని స్నాక్స్ అందించాలి. మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా సాయంత్రం పూట కూడా విద్యార్థులకు ఏదైన స్నాక్స్ ఇవ్వాలి. స్థానికంగా దాతలు, స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు సహకరిస్తే పర్వాలేదు. అన్ని ప్రాంతాల్లో కంపెనీల్లేవు. ఉన్నా నిరంతరం సహకారం అందివ్వడం కష్టం. ప్రభుత్వమే విద్యార్థులకు స్నాక్స్ అందించాలి. స్నాక్స్ కోసం ప్రత్యేకంగా విద్యా శాఖకు నిధులు కేటాయించాలి.

భవన నిర్మాణ కార్మికులకు ఉచిత మోటార్ సైకిల్ ఇవ్వాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నవ తెలంగాణ-సిద్దిపేటఅర్బన్

భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలను పరిష్కరించి అర్హులైన కార్మికులకు ఉచిత మోటార్ సైకిల్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, భవన నిర్మాణ రంగ కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ అన్నారు. భవన నిర్మాణ రంగ కార్మికులతో కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్న వారందరికీ ఉచిత మోటార్ సైకిల్ అందిస్తామని 2022-23 బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని అన్నారు. ఈ హామీని అమలు చేయడానికి సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకున్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ఉచిత మోటార్ వెహికల్ ని అందించాలని డిమాండ్ చేశారు. అలాగే 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ప్రతి నెలా రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. అలాగే ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లును మంజూరు చేయాలని కోరారు. కార్మికులకు ఈఎస్ఐ ఆసుపత్రి పీఎఫ్ సౌకర్యం కల్పించేలా చూడాలని అన్నార. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏవో అబ్దుల్ రెహమాన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు నాయకులు మామిడాల కనకయ్య, జిల్లా అధ్యక్షుడు చింతల వెంకటయ్య , శ్రీనివాస్ జిల్లా నాయకులు పోతురాజు వీరయ్య, నారాయణ, ఎర్ర రాజు, చందర్, బాలయ్య, రాజు, యాదయ్య, బాల్ నర్స్, మల్లయ్య మందపల్లి చంద్రం, పోతురాజు రాజు, ఇబ్రహీం పురం ఐలయ్య, తిరుపతి, కమ్మలింగం,రవి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆశయం మేరకు ఇంటింటికీ తాగునీరు

సీఎంవో కార్యదర్శి స్మిత సబర్వాల్

నవతెలంగాణ- గజ్వేల్



ప్రభుత్వ ఆశయం మేరకు ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి స్మిత సబర్వాల్ అన్నారు. శనివారం గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామంలో మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప లక్ష్యంతో తీసుకొచ్చారన్నారు. వేలాది కోట్ల రూపాయలను వేలాది కిలోమీటర్ల ప్రధాన పైప్లైన్ మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా ఇంటింటికీ నల్లాల బిగింపు పూర్తి చేసి తాగునీరు అందిస్తున్నామన్నారు. ముందస్తు ప్రణాళికాబద్ధంగా పనిచేసే అధికారులు క్షేత్రస్థాయిలో లీకేజీలు సరిచూసుకొని రానున్న వేసే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ తాగునీరు అందించాలని ఆదేశించారు. గృహాలతో పాటు వసతి గృహాలకు, విద్యాసంస్థలకు, పాఠశాలకు ప్రభుత్వ కార్యాలయాలకు తాగునీరు అందించాలన్నారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ స్థానిక సంస్థ అధికారులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, మిషన్ భగీరథ ప్రత్యేక అధికారి రాజయ్య, మిషన్ భగీరథ సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, డి ఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడిగా నాగరాజు

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట శ్రీ బీరప్ప స్వామి గొర్రెల కాపరుల సహకార సంఘం కార్యవర్గ సమావేశం శనివారం జోగిపేటలోని కుర్మఉన్ని సంఘం కార్యాలయంలో జరిగింది. 5 సంవత్సరాలకు సంబంధించిన గొర్రెల కాపరుల సహకార సంఘం ఎన్నికలు ఆ శాఖ ఎన్నికల అధికారి విజయ లక్ష్మి, ఆడిటర్ అధికారి నరేష్ సమక్షంలో నిర్వహించారు. ముందుగా సభ్యులందరూ డైరెక్టర్లను ప్రతిపాదించగా అధ్యక్ష ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. శ్రీ బీరప్ప గొర్రెల కాపరుల సహకార సంఘం జోగిపేట పట్టణ అధ్యక్షునిగా గూడెం నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా కడాల రాములు, ఉపాధ్యక్షులుగా గొర్లకాడి వెంకటేశం, డైరెక్టర్లుగా మాసగోని లక్ష్మణ్, కడాల మల్లేశం, ఉస నాగరాజు, బిర్ల అనిల్, గూడెం భాగ్య, బక్కమొల్ల శివకలలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి విజయలక్ష్మి ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకదారుల సంఘం డైరెక్టర్ నవాబ్ గారి భూమయ్యలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. గొర్రెల కాపర్ల సంఘం అభివృద్ధికి కృషి చేయాలని చైర్మన్ మల్లయ్య సభ్యులకు సూచించారు..

కురుమ సంఘం పట్టణ అధ్యక్షునిగా మల్లయ్య

గొర్రెల కాపరుల సంఘం ఎన్నికల అనంతరం అక్కడే కురుమ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించి నూతన అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఇందులో కురుమ సంఘం పట్టణ అధ్యక్షునిగా మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికకాగా, కార్యదర్శిగా చిందం కుమార్, ఉపాధ్యక్షులుగా గొర్లకాడి మల్లేశం, డైరెక్టర్లుగా బురగొని హరీష్, చిందం మల్లేశం, గొల్ల వెంకటేశం, శ్రీనివాస్, మామిడిపల్లి శ్రీనివాస్, కడాల మల్లయ్య, కోశాధికారిగా ఉస జోగినాథులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..

కుర్మ సంఘం యూత్ కార్యవర్గం

కురుమ సంఘం ఉన్ని సమావేశం మందిరంలో జరిగిన సమావేశంలో నూతనంగా కురుమ యూత్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో యూత్ అధ్యక్షులుగా ఉస శివశంకర్, ఉపాధ్యక్షులుగా దండు మల్లేశం, కార్యదర్శిగా బి. మల్లేశం, డైరెక్టర్లుగా శంకర్, శివకృష్ణ, శ్రీకాంత్, పవన్ కుమార్, మహేందర్, జోగినాథ్ లు ఎన్నికయ్యారు. మహిళలకు సంబంధించిన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు.

జాతీయ స్థాయి ప్రజా వేక్షణ బృందం పర్యటన

నవతెలంగాణ-తొగుట



జాతీయ స్థాయి ప్రజా వేక్షణ బృందం శనివారం మండలంలో పర్యటించింది. జాతీయస్థాయి ప్రజావేక్షణ బృందం సభ్యులు జోయల్ జోసెఫ్, వినోద్, నురోద్దీన్, సతీష్ కుమార్ కాన్గల్, తుక్కాపూర్ గ్రామ పంచాయతీలను సందర్శించి అక్కడ జరిగిన పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఉపాధి హామీలో లబ్ధి పొందిన లబ్దిదారులను ,పెన్షన్ కింద లబ్ధి పొందు తున్న లబ్దిదారులను, మహిళా సంఘ సభ్యుల లబ్దిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించి కేంద్ర ప్రభుత్వా నికి తెలియజేసి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నం చేస్తామని బృందం సభ్యులు హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ ద్వారా కూరగాయల పందిరి పెట్టుకున్న రైతు పోతరాజు భూమవ్వ, ఆయిల్ పామ్ సాగుచేసు కున్న రైతు కుమ్మరి లక్ష్మి,పశువులు పాక నిర్మిం చుకున్న రైతు నాయిని రాజలింగం క్షేత్రాలు సంద ర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.కాన్గల్ గ్రామ పరిధి లో ఈత తోట ద్వారా లబ్ధి పొందుతున్న గీత కార్మి కుల సంఘం సభ్యులను అభినదిచారు.తుక్కా పూర్ గ్రామంలో చేపల చెర్వును నిర్మించు కున్న రైతు గోపని రాములు క్షేత్రాన్నిపరిశీలించడం ద్వారా మానసిక పునరుత్తేజాన్ని కలుగజేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.కొంత మంది రైతులకు ఇలాంటి సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో కాన్గల్ సర్పంచ్ ప్రేమల చంద్రారెడ్డి,తుక్కా పూర్ సర్పంచ్ చిక్కుడు చంద్రం, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మార్కె ట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య,ఉప సర్పంచ్ శ్రీలత,వార్డు సభ్యులు, ఎంపీడీఓ యం. శ్రీధర్, ఎంపిఓ యన్. చందన,ఎంపిఓ కిషన్ రాజ్,ఏపీఎం మగ్దుమ్ అలీ,టీయేలు రమేష్, శ్రీనివాస్, సంతోష్, పంచాయతీ కార్యదర్శులు, ప్రవీణ్, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను అవమానించిన మల్లేశంను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-కొండపాక



జాతీయ జెండాను అవమానపరిచిన ఏఎస్‌సీడీఓ మల్లేశంను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నవీన్ అన్నారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ఏవో అబ్దుల్ రహమాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కర్రోల్ల నవీన్ మాట్లాడుతూ సిద్దిపేట గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట తాలూకా ఆఫీసులో తాలూక ఆఫీసర్ మల్లేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆకాశముత్తుగా ఎస్ఎఫ్ఐ బృందం తాలూకా కార్యాలయంలో సందర్శించడం జరిగింది అలాగే జాతీయ జెండాను పరిశీలించడం జరిగింది కొత్త జెండా ఎగిరేయాలి కానీ మాసిపోయిన జెండాను ఎలా ఎగరేస్తారు అని ప్రశ్నించగా, నాకు ముందుగా నా హాస్టల్ ముఖ్యం తాలూకా ఆఫీసులో జాతీయ జెండా ఎలా ఉంటే ఏంది అని అన్నారని తెలియజేశారు. అదే సమయంలో ఆఫీస్ లో ఇంకో చినిగిన జెండా ఉంది అది చూపించి ఈ చిన్న జెండా ఏ మాసిన జెండా పర్వాలేదు కదా అనేలా జాతీయ గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడడం దురహంకారమని అన్నారు. ఇలా జాతీయ జెండాను ఎగతాళిగా మాట్లాడినటువంటి తాలూకా ఆఫీసర్ మల్లేశం గారిపై విచారణ జరిపించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి చెప్యాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు

గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట



నవ తెలంగాణ-దౌల్తాబాద్: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ దౌల్తాబాద్ మండలంలోని లింగరాజ్‌పల్లి గ్రామంలో శనివారం ముదిరాజ్ భవనానికి స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వం సీసీరోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేసింది. పాఠశాల ప్రహరీ త్వరలో మంజూరు చేస్తామని హమీ ఇచ్చారు. త్వరలో మెదక్ పార్లమెంటు సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సర్పంచ్ ఉప్పు సర్పంచ్ మాజీ సర్పంచ్ ముదిరాజ్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో ట్యూటర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ట్యూటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి మెడికల్ కళాశాలలో 13 ట్యూటర్ పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అనాటమీ 3 పోస్టులు, ఫిజియాలజీ 4, బయో కెమిస్ట్రీ 2, ఫార్మకాలజీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 2 పోస్టుల ను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్ట్ ఎంఎస్సి (మెడికల్) డిగ్రీలో 80 శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. అభ్యర్థి వయస్సు 45 సంవత్సరాల లోపు ఉండాలని స్పష్టం చేశారు. ఎంపికైన ట్యూటర్ కు నెలకు రూ.57,700 కన్సాలిడేటెడ్ పే ఉంటుందన్నారు. దరఖాస్తులు ఈనెల 31 నుండి సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల వెబ్సైట్ %హ్ట్టజూ://స్రఎఽయిఅస్త్రుతీవఎఎఎ.శీతీస్ర% మరియు డిఎంఈ వెబ్సైట్ %ఎఎవ్.వశ్రీఖఅస్త్రుఖు.స్రశీజ.ఱఅ% నుండి పొందవచ్చని తెలిపారు. పూరించిన దరఖాస్తులను 3.02.2023 సాయంత్రం 5 గంటల లోపు సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.దరఖాస్తుతో పాటు అభ్యర్థి ఆధార్, పాన్ కార్డ్, ఎస్ ఎస్ ఎసి/బర్త్ సర్టిఫికెట్, ఒకటి నుండి ఏడవ తరగతి వరకు చదివిన స్టడీ /బోనఫైడ్ సర్టిఫికెట్స్, బి ఎస్సీ మరియు ఎం ఎస్ సి డిగ్రీ సర్టిఫికెట్స్, ఎంఎస్సీ మార్కుల మెమో జిరాక్స్ ప్రతులను సమర్పించాలని సూచించారు. ఫిబ్రవరి,6న ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి మూడు లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9849042789 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ - పటాన్ చెరు



నూతన దేవాలయాల నిర్మాణాలకు సహాయ సహకారాలు అందించనున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీలో గల శ్రీ ఉమామహేశ్వర దేవాలయ ఆవరణలో నూతనంగా నిర్వహి స్తున్న అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.14 లక్షల విరాళం అం దజేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు రూ.పది లక్షలు అందించినట్లు తెలిపారు. శనివారం మరో రూ.నాలుగు లక్షల విరాళాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయ సప్తమ వార్షికోత్సవం

పటాన్‌చెరు మండలం భానూరు గ్రామంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం సప్తమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బుగ్గ రాజేశ్వరస్వామి ఆలయంలో బహిరంగ వేలం

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



నారాయణరావుపేట మండలంలోని శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి దేవస్థానం శివరాత్రి ఉత్సవాల కోసం శనివారం దుకాణాలను బహిరంగ వేలం వేశారు. ఈ వేలంపాటలో రూ.3,52,000 ఆలయానికి వచ్చినట్లు దేవస్థానం చైర్మన్ పోదిల కిషన్ తెలిపారు. బహిరంగ వేలంలో పలువురు టెండర్‌దారులు పొల్గన్నారు. కొబ్బరికాయలకు జాతర, జాతర అనంతరం విక్రయాలకు, నూనే గురుగులు, ప్రసాదములు, కొబ్బరి చిప్పలకు మొత్తం రూ.3,52,000 టెండర్లు దక్కించుకున్నారు. దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ శివరాజ్, ఈఓ మోహన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ చందు, ఆలయ కమిటీ సభ్యులు చల్ల సంతోష్ రెడ్డి, పోతుల శ్రీనివాస్, సర్పంచులు శంకర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కోనయ్యగారి ఏల్లయ్య, ఉప సర్పంచ్ స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీకి వైకుంఠ రథం అందజేత

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని పాములపర్తి గ్రామపంచాయతీకి గ్రామ సర్పంచ్ తిర్మల్ రెడ్డి, వారి సోదరుడు పాములపర్తి వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం వైకుంఠ రథమును వారి తల్లి పాములపర్తి ప్రమీల రెడ్డితో కలిసి శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్నకు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పద్మనర్సింలు, మర్కుక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, నాయకులు క్రాంతి కుమార్, మల్లేశం, అశోక్, తదితరులున్నారు

డాకూర్‌లో మురికి కాల్వ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ మండల పరిధి లోని డాకూర్ గ్రామంలో మురికి కాలువ నిర్మాణానికి సర్పంచ్ కలాలి పూజా రమేష్ గౌడ్ శనివారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. గ్రామంలోని పీర్ల మసీదు నుంచి ఇందూరి నర్సింలు ఇంటి వరకు నూతన మురికి కాల్వ పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అవసరమున్న చోట మురికి కాల్వలు, సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. పార్టీలకతీతంగా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని ఆమె తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజయ్, ఎంపీటీసీ ప్రమీల, కార్యదర్శి వినీత్, గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, భూమయ్య సంజీవయ్య, ప్రవీణ్, దుర్గేష్, కృష్ణ పాల్గొన్నారు.

అటవీ కళాశాల పరిశోధన సంస్థ ఏడో అకాడమీ కౌన్సిల్ సమావేశం

నవతెలంగాణ-ములుగు



అటవీ కళాశాల పరిశోధన సంస్థ ఏడో అకాడమీ కౌన్సిల్ సమావేశం ఫారెస్ట్ కళాశాలలోని బోర్డు రూంలో విద్యా సంబంధిత కార్యాకలాపాలు పెండింగ్లో ఉన్న సమస్యల ఆమోదల గురించి నిర్వహించారు ఫారెస్ట్ కళాశాల రీసెర్చ్ సెంటర్ డీన్ ప్రియాంక వర్గీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐఎస్ఎఫ్, పిసిసిఎఫ్ ప్రియాంక వర్గీస్ ఫారెస్ట్ కళాశాల డీన్, డాక్టర్ బి నీరజ ప్రభాకర్ వైస్ ఛాన్సలర్ శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఆర్టికల్చర్ యూనివర్సిటీ డాక్టర్ సీమ డీన్ డీజే టిఎస్యు ఈ వెంకట్ రెడ్డి ఐఎఫ్ఎస్సి డైరెక్టర్ ఐఎఫ్బి డిజి పాల్గొన్నారు.

మందార ఆకు మీద లాలా లజపతిరాయ్ చిత్రం



నవతెలంగాణ-గజ్వేల్: లాలా లజపతి రాయ్ జయంతిని పురస్కరించుకుని మందారం ఆకు మీద అతి చిన్నగా లాలా లజపతి రాయ్ చిత్రాన్ని అత్య అద్భుతంగా చిత్రించి శనివారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన దేశ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ లాలా లజపతి రాయ్ స్వతంత్ర సమర యోధులలో ఒకరన్నారు. భారత స్వాతంత్ర సంగ్రామంలో బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడన్నారు.

జోగిపేట కోర్టులో కంటి వెలుగు కార్యక్రమం



నవతెలంగాణ-జోగిపేట

మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జోగిపేట కోర్టులో కంటి వెలుగు కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. జూనియర్ సివిల్ జడ్జి ధనలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు, జైలు సిబ్బంది కి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమున్నవారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఏజీపీ హరినారాయణ వర్మ , డాక్టర్ అశోక్, బార్ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీకాంత్, న్యాయవాదులు లింగమయ్య, నర్సింలు, సీఐ లు నాగరాజు, ఎస్సై సామ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌వీకేఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని సీఎం మినీ క్యాంప్ కార్యాలయంలో టీఆర్‌వీకేఎస్ గజ్వేల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం క్యాలెండర్, డైరీని శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నమాజ్ ,సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పరశురాములు, గజ్వేల్ డివిజన్ ప్రెసిడెంట్ ఖదీర్, సర్పంచ్ నరేష్ గుప్తా, నరసింహులు కార్మిక సంఘ సభ్యులు తదితరులున్నారు.

30న జాబ్ మేళా

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రాధిక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 150 ఉద్యోగాల కోసం ఉదయం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల పాత వెలుగు ఆఫీస్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 50 టెలి మార్కెటింగ్, 50 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, 50 కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్స్(బిపిఓ) పోస్టులు ఉన్నాయని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు ఉండాలని, విద్యార్హతలు ఇంటర్/ డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులని తెలిపారు. జీతం రూ.17,500-రూ.30 వేలు ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 30న నిర్ణీత సమయంలోగా నేరుగా జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 08455-271010లో సంప్రదించాలన్నారు.

విద్యార్థులతో అంకని ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

తాళపల్లి సర్పంచ్ అంకని ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఫసల్వాది జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా తాళపల్లి సర్పంచ్ అంకని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు విద్యార్థులతో కలిసి నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. స్కూల్లో ఎలాంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రవీణ్ (కన్నాయాదవ్), రాకేష్, నాయబ్, ప్రశాంత్, మనోజ్, మనీష్, సంతోష్ పాల్గొన్నారు.

యోగా ఆరోగ్యానికి ఎంతో మేలు



నవతెలంగాణ-నంగునూరు

ప్రతి రోజు సూర్య నమస్కారాలు చేయడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దారం నాగేందర్ రెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో రథ సప్తమిని పురస్కరించుకుని ప్రముఖ యోగా శిక్షకులు బొజ్జ అశోక్ విద్యార్థులకు సూర్య నమస్కారాలు చేయడంపై అవగాహన కల్పించి, విద్యార్థులచే సూర్య నమస్కారాలు చేయించారు. ఈ సందర్భంగా నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య ప్రదాత, కనిపించే దైవం సూర్యుని ఉపాసన చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢత్వాన్ని కల్గి ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, సమ్మయ్య, ప్రసన్న రాజ్య లక్ష్మి, సీహెచ్.రమేశ్, మంజుల, తడకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

కారు ద్విచక్ర వాహనం ఢీ



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో శుక్రవారం రాత్రి భారత పెట్రోల్ పంపు సమీపంలో కారు ద్విచక్ర వాహనం ఢీకొనడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం... మండల కేంద్రమైన దౌల్తాబాద్‌కు చెందిన ముఖ్యర మల్లేశం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో శుభకార్యానికి వెళుతున్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని దొంగల ధర్మారం గ్రామానికి చెందిన స్వామి, వినయ్, వంశీలు కలిసి గజ్వేల్ కూలీ పనికి పోయి తిరిగి వస్తున్నారు. ఇదే సమయంలో మండల పరిధిలోని కోనయ పల్లి నుంచి వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే వైద్యం కోసం ప్రైవేట్ వాహనాల్లో గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై చైతన్య కుమార్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ కొండపాక

కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలో గడ నిధులతో ప్రాథమిక పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి రాగల సుగుణ దుర్గయ్య శనివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ , ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, రైతుబంధు సమితి దుర్గయ్య, ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి , తిప్పారం గ్రామ బి ఆర్ ఎస్ కమిటీ అధ్యక్షుడు చరణ్, నాయకులు కృష్ణారెడ్డి, రమేష్ రెడ్డి, కోలరవీందర్, ఏఈ తిరుపతిరెడ్డి వార్డ్ మెంబర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గడక్ తండాలో నీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నా పాలకులు పట్టించుకోకపోవడం హేయమైన చర్య సీపీఎం ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ అన్నారు. శనివారం తండాను సందర్శించి నీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ తండాలో సుమారు 70 నుంచి 80 కుటుంబాలు 400 మంది వరకు నివసిస్తున్నా నీటి సమస్య విలయతాండవం చేస్తోందన్నారు. ఇండ్లకు నల్లా కలెక్షన్లు ఇచ్చినా నీటిని సరఫరా చేయకపోవడంతో ట్యాంకు నిరుపయోగంగా మారిందన్నారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు నీటి కోసం గొడవలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ తండాలో నెలకొన్న నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

వరి పొలాల పరిశీలన



నవ తెలంగాణ-హత్నూర

యాసంగి వరి పంటలో గత కొన్ని రోజులుగా పైరు మొదల్ల నుంచి పైవరకు ఎండి పోతుండటంతో శనివారం జోగిపేట సహాయ వ్యవసాయ సంచాలకులు అరుణ చింతల్‌చెరు, వడ్డేపల్లి గ్రామాల్లో పొలాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరిలో ఆశించే కాండం తొలిచే పురుగు మరియు అధిక చలి వల్ల జరుగుతోందని తెలిపారు. దీని నివారణకు ఎకరాకు కార్బోఫ్యూరన్ 3 జీ గుళికలు10 కిలోలు లేదా హైడ్రోక్లోరైడ్ 4 జీ గుళికలు 8 కిలోలు ప్రధాన పొలములో చల్లుకోవాలి రైతులకు సూచించారు. ఉధృతి అలానే ఉంటే క్వినాలఫాస్ 2 మి. లీ లేదా ప్రొఫానోఫస్ 2 మి. లీ లేదా కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి అని సూచించారు. సస్యరక్షణ చర్యల్లో భాగంగా రాత్రి పూట ప్రధాన పొలంలో నీటిని తీసివేసి ఆరబెట్టుకొని తిరిగి ప్రొద్దున నీరు పెట్టుకోవాలి. సోలార్ ట్రాప్స్ ను ఉపయోగించడం వలన కాండం తొలిచే పురుగు రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా వరి పంటలో అరికట్టవచ్చు అనవసరమైన రసాయన పురుగు మందుల వాడకంను తగ్గించవచ్చు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వర ప్రతాప్, రైతులు భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

దుబ్బాక గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి.



నవ తెలంగాణ రాయపోల్

'దుబ్బాక ఉప ఎన్నికలలో బీజేపీకి ప్రజలు ఓటు వేసి మోసపోయి గోసపడుతున్నారు. తిరిగి దుబ్బాక గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడం ఖాయం' అని ప్రజలు వాగ్దానం చేస్తున్నారని మెదక్ ఎంపీ, సిద్ధిపేట జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండలంలోని తిమ్మక్ పల్లి గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. అనంతరం ఎస్సీ కమ్యూనిటీ హాల్, రెడ్డి కమ్యూనిటీ హాల్, యాదవ కమ్యూనిటీ హాల్ మూడు భవనాలకు రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తూ భూమి పూజ చేశారు. నీటి శుద్ధికరణ కేంద్రం ప్రారంభోత్సవం చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి 8 మంది యువకులు టిఆర్ఎస్ పార్టీ చేరగా వారికి ఎంపీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ఏఎంసీ చైర్పర్సన్ ఇప్ప లక్ష్మి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, స్థానిక సర్పంచ్ నిర్మల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, రైతుబంధు మండలాధ్యక్షులు మున్న సర్పంచులు స్వామి, వెంకటరామిరెడ్డి, ప్రవీణ్, ఎంపిటిసి వెంకటయ్య, సీనియర్ నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి, ఇప్ప దయాకర్, రామా గౌడ్, మంజూరు, గణేష్, మల్లారెడ్డి, విష్ణు రెడ్డి, ప్రవీణ్, విష్ణు, వెంకటేశం, ప్రభాకర్, భగవాన్ రెడ్డి, కనకా రెడ్డి, ధనియాకర్, జాఫర్, రాజయ్య, వెంకట్ గౌడ్, ప్రశాంత్, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కారును గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఔటర్ రింగ్ రోడ్డుపై ఆగి ఉన్న కారును గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... మేడ్చల్ జిల్లా కొంపల్లికి చెందిన వ్యాపారి ప్రదీప్(64) శనివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో పెద్ద అంబర్‌పేట నుంచి ఔటర్ రింగ్ రోడ్డు పైనుంచి కొంపల్లి కారులో వస్తుండగా మేడ్చల్ దగ్గర కారు దిగాల్సి ఉండగా మరిచిపోయి ముందుకు వెళ్లొచ్చారు. మండలంలోని పోచారం శివారులోకి రాగానే వెనకాల నుంచి కారును డీసీఎం ఢీకొనగా కారు పంచరవ్వగా పక్కకు ఆపి డీసీఎం డ్రైవర్ మోతీరాం. డ్రైవరు ఓం ప్రకాష్ కారు టైరు మార్చుతున్నారు. ఈ క్రమంలో ఓనర్ ప్రదీప్ కారు వెనకాల ఉండి చూస్తున్నాడు. అదే సమయంలో గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి కారును ఢీకొంది. దీంతో కారు నుజ్జునుజ్జవ్వగా కారు వెనకాల నిల్చున్న ప్రదీప్‌కు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. డీసీఎం డ్రైవర్ మోతిరామ్‌కు బలమైన గాయాలయ్యాయి. వెంటనే అతన్ని నగరంలోని యశోద ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ ఓం ప్రకాష్‌ను మరో ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్సై ప్రసాదరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపల్ అభివృద్ధి దేశానికి ఆదర్శం: ఎమ్మెల్సీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, వైస్ చైర్మన్ జాకీర్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డులో అభివృద్ధి పనులకు కోటి ఐదు లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో సీసీ రోడ్లకు శనివారం భూమి పూజ చేశారు. మున్సిపల్ పరిధిలోని ముఖ్యమంత్రి కేసీఆర్ మినీ క్యాంప్ ఆఫీస్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా గజ్వేల్ పట్టణ అభివృద్ధికి కృషి చేయలేదని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు కృషితో మున్సిపల్ అభివృద్ధికి 23 కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారు గుర్తు చేశారు. ఈ నిధులు మొదటి దశలో వారు చెప్పారు. రెండో దశలో మరిన్ని నిధులు మంజూరు చేస్తారని వారు పేర్కొన్నారు. స్థానిక కౌన్సిలర్ శ్యామల మల్లేశం వార్డుకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తున్నారని వారు చెప్పారు. వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వారు చెప్పారు. గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధి విషయంలో అండర్ డ్రైనేజీ ఇప్పటికే 100 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేస్తున్నారన్నారు మరో 45 కోట్లు అవసరం ఉన్నాయని ఇప్పటికే ప్రతిపాదన పంపినట్లు వారు గుర్తు చేశారు. మురికి నివారణకు చర్యలు బాగానే పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్, నాయకులు నవాజ్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటకలో బీఆర్ఎస్‌ను బలోపేతం చేస్తాం: ఎమ్మెల్యే



నవ తెలంగాణ-నారాయణఖేడ్

కర్ణాటకలో బీఆర్ఎస్‌ను బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా తాలూక కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో చర్చించామన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో రైతుబంధు, రైతుబీమా, ప్రాజెక్టుల నిర్మాణం, కల్యాణలక్ష్మి తదితర అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ఈ పథకాలు మా ప్రాంతంలో ప్రజలకు అందాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్‌లో చేరి బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సిద్దు పుళర్,ఆమ్ ఆద్మీ పార్టీ సౌత్ బీదర్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్ కుమార్ పాటిల్,బీదర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ జమిల్ ఖాద్రీ,బీదర్ పట్టణ వైస్ ప్రెసిడెంట్ నదీమ్,పండరి శర్మ,ఎస్సీ ఎస్టీ మోర్చ అధ్యక్షులు,పుండలిక్ లింగ్దరికర్, కోశాధికారి జావిద్,ఎస్సీ మోర్చ కంటెప్ప గుప్త, దీలిప్ దొద్మని ప్రధాన కార్యదర్శి,ఔరద్ సంజీవ్ కుమార్ హెగ్గ, నాయకులు కార్యకర్తలు, నారాయణఖేడ్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వావిలాలలో టీబీ నిర్ధారణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ



నవ తెలంగాణ-జిన్నారం

జిన్నారం మండలం వావిలాల గ్రామంలో క్షయ నిర్ధారణ పరీక్ష కేంద్రాన్ని జిన్నారం ఎంపీపీ దమ్ము గౌని రవీందర్ గౌడ్, స్థానిక ఉప సర్పంచ్ నవనీత రెడ్డి బృందం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఏర్పాటైన కార్యక్రమంలో జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్ము గౌని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ స్థానికంగా వావిలాల గ్రామంలో ప్రారంభించిన క్షయ నిర్ధారణ పరీక్ష ల కార్యక్రమాన్ని సంబంధిత వ్యాధి లక్షణాలు ఉన్నవారు వినియోగించుకోవాలని కోరారు.వైద్య నిపుణుల పర్యవేక్షణలో అవసరమైన మేరకు సంబంధితలకు తగిన పరీక్షలు జరుపుతున్నారని ఎంపీపీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు క్షయ వ్యాధి అంశాలు లేకుండా వివిధ వైద్యపరమైన ఆరోగ్యదాయకమైన అవగాహన ఎప్పటికప్పుడు వైద్య విభాగం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వావిలాల ఉపసర్పంచ్ నవనీత్ రెడ్డి,వావిలాల గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు, డాక్టర్లు,స్థానిక వైద్య ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

స్రవంతి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ



నవతెలంగాణ జహీరాబాద్

కష్టపడి చదివిన విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణించగలుగుతారని ఎమ్మెల్యే మాణిక్యరావు మాజీ స్పీకర్ మధుసూదనాచార్యులు అన్నారు .శనివారం జహీరాబాద్ పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. స్రవంతి జూనియర్ కళాశాలలి లో జరిగిన సంకల్ప కార్యక్రమం ఎంతో ప్రావీణ్యత చదువుకుందని అన్నారు. అనంతరం కలాశాల ప్రిన్సిపల్ క్రిష్ణమా చారి ఎమ్మెల్యే గారికి శాలువాతో సన్మానించా రు. గత ఏడాది ఇంటర్మీడియేట్ లో అత్యధిక మార్కులు సాధించి కాలేజి టాపర్ లు గా నిలిచిన విద్యార్థినీలు.శ్రీహరి చందన, గౌరీ రుద్రాక్ష లకు ఎమ్మెల్యే మరియు ఎంఎల్సి గార్లు సన్మానించి మోమెంటోని అందజేశారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ విద్యతులను చూస్తుంటే తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు వస్తున్నాయని అన్నారు. కష్టపడి చదివి సమాజంలో ఉన్నత మయిన స్థానం లో వుండే విధంగా ప్రాణాలికలు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పార్టీ కోహిర్ మండల అధ్యక్షులు నర్సింలు యాదవ్, ఇజ్రాయేల్ బాబి, సత్యం ముదిరాజ్, బండి మోహన్, మొహమ్మద్ యూనిస్, ముర్తుజ, ఉపేందర్, షివప్ప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను సందర్శించిన ఒరిస్సా రైతు ప్రతినిధుల బృందం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను గడ స్పెషల్ ఆఫీసర్ ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో ఒరిస్సా రైతుప్రతినిధుల బృందం శనివారం సందర్శించడం జరిగింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికారు. ఒరిస్సా రైతు ప్రతినిధి కో ఆర్డినేటర్ దేవి ప్రసాద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ తోనే నవ నిర్మాణ భారత దేశం సాధ్యమవుతుందని అన్నారు. వారి సారథ్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. చిన్న రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాలు చూస్తూనే అర్థం అవుతుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల ప్రకారం వారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూడటానికి వచ్చామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశం మొత్తం విస్తరిస్తే అందరూ సుఖసంతోషాలతో ఉంటారన్నారు. రైతుబంధు, రైతుబీమా, రైతులకు ఉచిత నాణ్యమైన కరెంట్ పథకాలు బాగున్నాయని తెలిపారు. మార్కెట్ సెక్రటరీ జాన్వెస్లీ , సూపర్వైజర్ మహిపాల్, ఒరిస్సా రైతు ప్రతినిధుల బృందం తదితరులు ఉన్నారు.

లక్ష మెజార్టీ లక్ష్యంగా పనిచేస్తాం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ప్రతిపక్షాలు పోటీ చేస్తే డిపాజిట్లు గల్లంతు అవ్వడం ఖాయమని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి గజ్వేల్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని, లక్షకు పైగా మెజారిటీతో గెలుపు ఖాయమని గజ్వేల్, మర్కుక్ మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండే మధు, మర్కుక్ కరుణాకర్ రెడ్డి, మర్కుక్ మండల బీఆర్ఎస్ బీసీసెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. శనివారం గజ్వేల్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గత 8 సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. గజ్వేల్ అభివృద్ధిలో 50 సంవత్సరాలు ముందుకెళ్లిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పటికీ అప్పటి పాలకులు ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశారన్నారు. గజ్వేల్ లోనే కాకుండా ఈ సారి తెలంగాణ రాష్టములో 100కు పైగా స్థానాలు బి.అర్.యస్ కు ఖాయం అన్నారు.దేశం లో ఎక్కడ లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అధించిన ప్రభుత్వం బిఆర్ యస్ ప్రభుత్వం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కి అతితక్కువ కాలంలో దేశంలో అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గం రాష్ట్రంలో అభివృద్ధిలో ముందంజలో ఉంటే దేశంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ముందంజలో నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దే అన్నారు. బిఆర్ఎస్ ఏర్పడిన తర్వాత కేంద్ర ,రాష్ట్ర బిజెపి నాయకులు గుండెల్లో రైలు పరిగెడుతున్నాయన్నారు. బిజెపి ,కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రంలో రెండవ స్థానం కోసం పోటీ పడుతున్నయన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర రాజకీయాల్లో బిఆర్ఎస్, కెసిఆర్ చక్రం తిప్పడం కాయం అన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో అక్రమాలు



నవతెలంగాణ-జహీరాబాద్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో చోటుచేసుకున్న అక్రమాలపై విచారణ జరిపించాలని టీపీసీసీ నాయకులు వై.నరోత్తం అన్నారు. 'రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని వాగ్దానం చేసింది. జహీరాబాద్ పట్టణంలో రెండుమార్లు 20 వేల మంది దరఖాస్తు చేశారు. రహమత్‌నగర్‌లో 312, హొతిబీలో 700 ఇండ్లు నిర్మించారు. రహమత్‌నగర్‌లో 312 ఇండ్లు పూర్తి కావడంతో లబ్ధిదారులకు లాటరీ పద్ధతి ద్వారా కేటాయించారు. ఇందులో 70 మందికి ఇండ్లు ఉన్న వారికి కేటాయించారు. ఇతర రాష్ట్రాల వారికి 36 ఇండ్లు, స్థానికేతరులకూ కేటాయించారు. ఇందులో అధికారులు ఏ మేరకు అవకతవకలకు పాల్పడ్డారో అర్థమవుతోంది' అని అన్నారు. అర్హులైన వారందరికీ లాటరీ పద్ధతిలో కాకుండా నేరుగానే కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మైనుద్దీన్, పాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ వాహనాలను దుర్వినియోగం చేస్తున్నారని ఎంపీడీవోకు ఫిర్యాదు

నవ తెలంగాణ-హత్నూర

మండలంలోని బోర్పట్ల గ్రామ పంచాయతీ వాహనాలను స్వంత పనులకు ఉపయోగిస్తూ దుర్వినియోగం చేస్తున్నారని ఎంపీడీవో శారదాదేవికి బోర్పట్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ విఠల్ శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ వాహనాలను స్వంత పనులకు ఉపయోగించి దుర్వినియోగం చేయడమే కాకుండా వాహనాలను గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి తన ఇంటి ఆవరణలో పెట్టుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక



నవ తెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై కర్ణాటక ప్రాంతం చిలర్గ గ్రామస్తులు 50 మంది న్యాల్‌కల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శివకుమార్ పటేల్, సంజీవ్ ఠాగే, వైద్యనాథ్, పండరి మరాఠా, జేమ్స్, శివకుమార్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. న్యాల్‌కల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవికుమార్, రాజు పటేల్, మల్గి సర్పంచ్ మారుతి యాదవ్, వడ్డీ సంగమేష్, సిద్ధారెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా సరస్వతీ మాత పూజ



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పాతబస్తీలో సరస్వతీమాత పూజ నిర్వహించారు. ప్రముఖ సంఘ సేవకుడు, సామాజికవేత్త, మానవతావాది, బీజేపీ సీనియర్ నేత కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భరత్‌జా, ఆశిష్ జై, రాహుల్ మిశ్రా, రిషవిష్కరమ, సునీల్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ జోగిపేట

జోగుపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా బస్వ సత్య ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల శనివారం జోగిపేట బృందావన్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. స్థానిక కాలనీ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించారు. సంఘ అభివృద్ధికి కృషి చేయాలని అసోసియేషన్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, సభ్యులు రవీందర్, లక్ష్మణ్ గుప్తా, శర్మ, పి. సంతోష్, కే. నాగరాజు, కృష్ణ, లక్ష్మణ్, జి. సంతోష్, శ్రీనివాస్, రఘు,మణికంఠ, దత్తు, సత్యనారాయణ, అయ్యప్ప, విజయ్ పాల్గొన్నారు.

రథసప్తమి సందర్భంగా రథానికి పూజలు



నవతెలంగాణ జోగిపేట

రథ సప్తమి సందర్భంగా శ్రీ జోగినాథ స్వామి ఆలయం వద్ద శనివారం శ్రీ జోగినాథ స్వామి రథానికి పూజలు నిర్వహించారు. జోగినాథ స్వామి ఆలయ కమిటి సభ్యులు, ఆలయ పూజారి మడుపతి భద్రప్ప పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రథోత్సవ కమిటీ అధ్యక్షుడు డాకురి శివశంకర్, మాజీ మార్కెట్ చైర్మన్లు మల్లికార్జున్ గుప్తా, నాగభూషణం, మాజీ ఎంపీపీ రామగౌడ్, సభ్యులు చాపల వెంకటేశం, వడ్ల మాణయ్య, తుపాకుల సునీల్ కుమార్, తమ్మలి నర్సింలు, అల్లే గోపాల్, అల్లే యాదగిరి, చింతకుంట బిక్షపతి, ఆకుల నాగయ్య, పీర్ల సుధాకర్, కాల్వ నారాయణ రెడ్డి, చిల్వేర విఠల్ రెడ్డి, బంజ రవి, జలగరి యాదగిరి, అరిగే యాదగిరి, మహేందర్, చుట్టాకుల ప్రవీణ్, నర్ర హరి, తాలెల్మ నర్సింలు, డాకురి నాగరాజు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశంలో పాల్గొన్న పట్లోల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి



నవతెలంగాణ -నారాయణఖేడ్

మండలంలోని రుద్రరాం గ్రామానికి చెందిన విలేకరి సంగారెడ్డి నూతన గృహ ప్రవేశం శనివారం నిర్వహించారు. పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు కొంగరి చంద్రశేఖర్ రెడ్డి, రాంచేందం రెడ్డి, బి.రాజు పాల్గొన్నారు.

లాండ్రీ సెలూన్ షాప్‌లకు కరెంట్ కట్ చేసిన అధికారులు



నవ తెలంగాణ-హత్నూర


కరెంటు బిల్లులు చెల్లించలేదని లాండ్రీ సెలూన్ షాపులకు కరెంటు సరఫరా నిలిపివేయడంతో నాయి బ్రాహ్మణ, రజక సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఏఈ విజయ్ కుమార్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 250 యూనిట్ల ఉచిత విద్యుత్ సర్వీసు కల్పిస్తూ జీవో జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అకస్మాత్తుగా సర్వీస్ తొలగిస్తే తమ జీవనాధారమైన వృత్తిపై దెబ్బ పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే పేరుకుపోయిన కరెంటు బిల్లుల వసూళ్ల కోసం సర్వీసులను తొలగిస్తున్నామని విద్యుత్ ఆఫీసర్లు తెలిపారన్నారు. 250 యూనిట్ల ఉచిత బిల్లులు ప్రభుత్వం కట్టకపోవడం వల్ల పై ఆఫీసర్ ఆదేశాల మేరకే సర్వీసులను తొలగిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు వీరేశం, ఆంజనేయులు, బిక్షపతి, నరేందర్, శ్రీను నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న దుబ్బాక ఎమ్మెల్యే



నవ తెలంగాణ-మిరు దొడ్డి

ఎదురెదురుగా వస్తున్న బైక్, ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. లింగుపల్లి గ్రామానికి చెందిన జోగ్యారి నర్సింలు మిరుదొడ్డి నుంచి ఇంటికి వస్తున్న క్రమంలో ఆటోకు ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు తన వాహనం ఆపి సాయక చర్యలు చేపట్టారు. నర్సింహులను చికిత్స నిమిత్తం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి 108 సాయంతో తరలించారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ఫోన్ చేసి క్షతగాత్రులకి తక్షణమే మంచి వైద్యం అందించాలని ఆదేశించారు.



భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

ఎమ్మెల్యే మదన్ రెడ్డికి విశ్రాంతి ఉద్యోగుల వినతి

నవతెలంగాణ-నర్సాపూర్



విశ్రాంతి ఉద్యోగుల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ శనివారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డికి విశ్రాంతి ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి విశ్రాంతి ఉద్యోగుల భవన నిర్మాణం కోసం పట్టణంలోని రైతు వేదిక పక్కన 200 గజాల స్థలం కేటాయించాలని స్థానిక తహసీల్దార్ ఆంజనేయులును ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆదేశించారు. భవన నిర్మాణం కోసం తన సొంత నిధుల నుంచి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తానని విశ్రాంతి ఉద్యోగులకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు మల్లారెడ్డి, గౌస్ బేగ్, గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో ఆదుకుంటున్న సీఎం

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్ : ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం హైదరాబాదులోని తన నివాసంలో మండలంలోని రంగాయిపల్లి గ్రామానికి చెందిన భాస్కరాచారికి రూ.30 వేలు, ధర్మరాజు పల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులకు రూ.52 వేలు, కోనాయిపల్లి గ్రామానికి చెందిన శిరీషకు రూ.36 వేలు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరు కాగా ఉమ్మడి మండలాల పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డికి చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి పేదలను ఆదుకుంటున్నట్లు తెలిపారు మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తూ ఆదుకుంటున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నాగులపల్లి సర్పంచ్ కావేరి గారి భగవాన్ రెడ్డిలు పాల్గొన్నారు

జీరో సర్వీసు బదిలీలకు అనుమతినివ్వాలి

అడిషనల్ కలెక్టర్‌కు యూఎస్పీసీ వినతి

నవతెలంగాణ-మెదక్ రూరల్

పైరవీ బదిలీలు ఆపాలని, జీరో సర్వీసు బదిలీలకు అనుమతి ఇవ్వాలని, ఎస్జీటీ, ఎల్పీ స్పౌజ్ బదిలీలు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం మెదక్ జిల్లా కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూఎస్పీసీ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియను అపహాస్యం చేస్తూ, రాజకీయ పలుకుబడితో చేస్తున్న వందలాది పైరవీ బదిలీలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. బదిలీల్లో కనీస సర్వీసు నిబంధనను తొలగించాలన్నారు. మిగిలిన ఎస్జీటీ, ఎల్పీ స్పౌజ్ బదిలీలను నిర్వహించాలని, 317 లో బలవంతంగా బదిలీ చేయబడ్డ వారిని స్థానిక జిల్లాలకు పంపాలని



ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం సానుకూలంగా స్పందన లేదని వారు వాపోయారు. ఏ విధమైన అక్రమాలకు తావులేకుండా బదిలీలు పారదర్శకంగా జరపాలని ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో సూచించిన ప్రభుత్వమే పైరవీ బదిలీలకు తెరలేపడం ఉపాధ్యాయుల్లో అశాంతికి కారణమౌతుందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలకు హామీ ఇచ్చిన విధంగా పైరవీ బదిలీలు నిలిపేసి, ఉపాధ్యాయులు అందరికీ బదిలీల్లో పాల్గొనే అవకాశం ఇచ్చి వెబ్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు సంగయ్య, వెంకట్ రామ్ రెడ్డి పద్మారావు, టీఎస్ యూటీఎఫ్ మెదక్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ రావు, పద్మా రావు, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ కుమార్, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి నజీరొద్దీన్ నాయకులు లింబేష్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్

నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్/మనోహరాబాద్



గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు గ్రామ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కాళ్లకల్‌లో సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ అధ్యక్షతన కార్యదర్శి శంకర్ గౌడ్ పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. కాళ్లకల్ పట్టణంలో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులు, గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తీర్మానం చేశారు. మహిళా భవనము, గ్రంథాలయం, పల్లె దవఖాన, పశువుల దవఖాన, స్మశాన వాటిక దగ్గర దహన సంస్కరణ వారికి ఇబ్బందులు కలుగుతున్నందున సంబంధిత సిబ్బందికి నెలకు రూ.5 వేల చొప్పున ఇచ్చే విధంగా అక్కడ ఒక వ్యక్తి ఉండేలా తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకే బోరు మంజూరు

నవతెలంగాణ-టేక్మాల్



ఆలయాలకు వచ్చే భక్తుల దాహార్తిని నివారించేందుకే బోరు వేయించడం జరిగిందని చింత స్వప్న రవి అన్నారు. శనివారం మండల పరిధిలోని షేర్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ టెంపుల్ ఆలయ ఆవరణలో నీటి కొరత ఉందని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే స్పందించి బోరు వేయించారన్నారు. ఏడుపాయలకు వెళ్లే భక్తులకు కూడా ఈ బోరు మోటార్ వలన ఉపశమనం కలుగుతుందన్నారు. ఆలయానికి నీటి కొరత ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇరువురి సహకారంతో బోరు వేయించడం జరిగిందన్నారు. ఆలయాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్వేతా శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, నాయకులు, రవి, మహేందర్, రాజా గౌడ్, మహేందర్ గౌడ్, సత్య గౌడ్, సర్దార్‌లు ఉన్నారు.

జల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మండల పరిధిలోని చింతకుంట గ్రామ శివారులో వెలసిన జల హనుమాన్ ఆలయంలో శనివారం రథసప్తమి సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్ సంధ్య దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రెడ్డిపల్లి ఉప సర్పంచ్ అశోక్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ శ్రీ జల ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకం, చందన లేపనం ప్రత్యేక పూజలు బాలయ్య పూజారి, రాధాకృష్ణ శర్మ శివరాజు పంతుల. ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ చారి తీర్థ ప్రసాదాలను పంచి పెట్టారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు ప్రజలు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రెడ్డిపల్లి అశోక్ గౌడ్, నూతన గౌడ సంఘం అధ్యక్షులు యాద గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్ చారి, ఆలయ పూజారులు రాధా కృష్ణ శర్మ, శివ, రాజు పంతులు, కొడిపాక సర్పంచ్ బాబు యాదవ్, నరేష్ యాదవ్, పృథ్వీరాజ్, దేవేందర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన మెదక్ ఎస్పీ

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించి ఏమైనా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, అన్ని కేసులు డిటెక్ట్ అవుతున్నాయా లేదా అని అల్లాదుర్గం సీఐ జార్జ్, పేట ఎస్సై బాలరాజును అడిగి వివరాలు తెలుసుకున్నారు. పలు కేసులకు సంబంధించి సీఐ, ఎస్ఐలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంఈపి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-వెల్దుర్తి



మాసాయిపేట మండల పరిధిలో పలు గ్రామాల్లో ఆర్ఎంపీ పీఎంపీగా ప్రజలకు అనునిత్యం సేవలందిస్తున్న వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఆర్ఎంపీ పీఎంపీ సభ్యులందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. ప్రథమ చికిత్స అందించి ప్రాణాలను కాపాడే బాధ్యత తమపై ప్రజలు ఉంచారన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు పరమేష్, సెక్రటరీ బాలరాజు, కోశాధికారి సత్యనారాయణ, మిగతా సభ్యులు జగపతి రెడ్డి, విజయకుమార్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మహేష్, సురేష్, సందీప్ గౌడ్, శ్రీకాంత్, లక్ష్మణ్, రవి, భాను ప్రసాద్, రాజు ఎన్నుకున్నారు.

విద్యుత్ వినియోగదారుల కరెంట్ బిల్లుపై ఏసీడీని రద్దు చేయాలి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్

నవతెలంగాణ -పాపన్నపేట



విద్యుత్ వినియోగదారుల కరెంట్ బిల్లులపై అదనపు విద్యుత్ వినియోగం(ఏసిడి)ని వెంటనే రద్దు చేయాలని మెదక్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షులు నీరుడి సత్యనారాయణ ముదిరాజ్‌లు పేర్కొన్నారు.శనివారం నాడు వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యుత్ కంపెనీలు నష్టాల్లో ఉన్నందున,కాళేశ్వరం ప్రాజెక్టుల్లో మోటార్లు చెడిపోయి నష్టం రావడం మూలంగా అడ్డదారిన కరెంట్ బిల్లులో ఏ సీడీ పేరుతో వినియోగదారుల పై అధికభారం మోపుతున్నారని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో ప్రతీ వస్తువు పెరిగిపోవటంతో సామాన్య మానవుని బ్రతుకు అగమ్యగోచరంగా తయారైందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

సామూహిక సూర్య నమస్కారాలు

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

రథసప్తమిని పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలో విద్యార్థులు శనివారం సామూహిక సూర్య నమస్కారాలు చేశారు. ప్రతిరోజు సూర్య నమస్కారాలు చేయడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో లాభాలు చేకూరుతాయన్నారు. రథసప్తమి ని పురస్కరించుకొని సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు వీరప్ప. ఆచార్య బృందం జైహింద్ రెడ్డి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

సర్దన, బురుగుపల్లి హాస్టల్ వార్డెన్‌లను సస్పెండ్ చేయాలి

అఖిలపక్షం ఆధ్వర్యంలో విద్యార్థులతో ధర్నా
ఎస్ఎఫ్ఐ మెదక్ బాధ్యులు జగన్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



సర్దన, బూరుగుపల్లి బీసీ హాస్టల్ వార్డెన్‌లను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్ డిమాండ్ చేశారు. కలుషిత నీరు తాగుతూ విద్యార్థులు అనారోగ్యాలు గురవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్ ఆధ్వర్యంలో బూరుగుపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ, బిజెపి, కాంగ్రెస్‌లు కలిసి ధర్నా నిర్వహించారు. హవెలిఘనపూర్ ఏఎస్ఐ రాజు ఆందోళనకాలను శాంతింప చేశారు. బూరుగుపల్లి గ్రామానికి తహసిల్దార్ నవీన్ కుమార్ చేరుకొని విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బూరుగుపల్లి బీసీ హాస్టల్‌ను సందర్శించిన ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం హాస్టల్లో మద్యం సేవించి వార్డెన్ విద్యార్థులను కొడుతున్నాడని ఆయన అన్నారు.హాస్టల్ వర్కర్స్ రోజు రోజు సిగరెట్లు, బీడీలు తాగుతూ ఎక్కడపడితే అక్కడ పారేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు విద్యార్థులు వార్డెన్‌కు సమస్యల గురించి తెలియజేసినా.హాస్టల్ వార్డెన్ సుధాకర్ రెడ్డి బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా బీసీ వెల్ఫేర్ తమ కుర్చీకే పరిమితం కావడం వల్ల వార్డెన్లకు ఇష్ట రాజ్యం అయిపోయిందని మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే ప్రతి హాస్టల్‌ను పర్యవేక్షణ చేయాలన్నారు. వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. బూరుగుపల్లి బీసీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని లేనియెడల హాస్టల్ ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసును ముట్టడిస్తామనిమ చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ ఇంచార్జ్ శాంతి కుమార్ ,ఎస్ ఎఫ్ ఐ నాయకులు రవి కుమార్, అజయ్, విద్యార్థులు రాజు, నిఖిల్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు పట్టుదలతో చదవాలి

సాఫ్ట్ వేర్ ఉద్యోగి చంద్రశేఖర్ సేవలు అభినందనీయం
ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి జీవితంలో అనుకున్నది సాధించాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి గ్రామంలో గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఎల్లయ్య కుమారుడు సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఏం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన ఏం చంద్రశేఖర్ సాఫ్ట్ వేర్ ఉద్యోగంలో చేరి ఉన్నత వ్యక్తిగా ఏదిగారన్నారు. చంద్రశేఖర్ ఉదార స్వభావంతో తమ సొంత గ్రామమైన చిప్పల్ తుర్తి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అంతేగాక చంద్రశేఖర్ పంపిణీ చేసే నోట్ బుక్‌లపై మహనీయుల చిత్రపటాలను వేయించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగి చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యే మదన్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాబ్యా నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్యామల లక్ష్మణ్ గౌడ్, ఎంపీటీసీ సంధ్యారాణి శత్రు నాయక్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ శివకుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హబీబ్ ఖాన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భోగ శేఖర్, పట్టణ అధ్యక్ష పంబల బిక్షపతి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, నాగేష్, మాజీ ఉపసర్పంచ్ ఎల్లయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

బస్ స్టేషన్‌ను సందర్శించిన ఆర్ఎం

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల కేంద్రంలో కనీస వసతులు లేని బస్టాండును శనివారం రీజనల్ మేనేజర్ సుదర్శన్, మెదక్ డిపో మేనేజర్ రవిచందర్, నర్సాపూర్ డిపో ఇన్చార్జి నరేందర్, కంట్రోలర్ వెంకట్ గౌడ్‌లతో కలిసి సందర్శించి పరిశీలించారు. బస్టాండ్ ప్రాంగణానికి నిధులు మంజూరు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ముందుగా గ్రామ ప్రజలు సహకరించి బస్టాండ్‌ను శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా స్త్రీ పురుషుల మూత్రశాలలను ఏర్పాటు స్తామని, ం. కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నర్సాపూర్ వయా వెల్దుర్తి నుంచి తూప్రాన్ వరకు నిరంతరంగా బస్సు సౌకర్యం మొదలు పెడతామన్నారు అలాగే మెదక్ నుంచి వెల్దుర్తికి అదనంగా మరొక నైట్ సెటిల్ బస్సు పంపుతామన్నారు. మండల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అధికారులతో మాట్లాడి రాత్రి వేళల్లో మెదక్ తూప్రాన్ నర్సాపూర్ నుంచి వెల్దుర్తికి రావాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఉదయం కూడా స్కూలు కాలేజీ ఇతర ఉద్యోగాలు చేసే వారికి సరైన రవాణా సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు ఈ సమస్యలు విన్న రీజినల్ మేనేజర్ మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రవాణా సంస్థ పూర్తిస్థాయిలో బస్సుల సంఖ్యను పెంచి ప్రజల రవాణా సౌకర్యాలు తీరుస్తామన్నారు కార్గో సేవలు కూడా ఇక్కడ అందుబాటులో ఉండేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామస్తులు కూడా ఉన్నారు.

పచ్చదనం పరిశుభ్రతలో కోనాయిపల్లి భేష్

జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



పచ్చదనం పరిశుభ్రతలో కోనాయిపల్లి గ్రామపంచాయతీ ఆదర్శంగా ఉందని పరిశుభ్రతలో భేష్‌గా ఉన్నట్టు జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా పేర్కొన్నారు. శనివారం మండలంలోని జీడిపల్లి వెంకటాపూర్ అగ్రహారం కోనాయిపల్లి(పి.టి) గ్రామాలను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలోని వీధులను తిరుగుతూ రోడ్లు, డ్రైనేజ్‌లను పరిశీలించారు ప్రజలను గ్రామ పంచాయతీ నుంచి సరైన సేవలు, త్రాగునీరు, కరెంట్ అందుతుందా, ప్రతి రోజు చెత్త బండి వచ్చి తడి, పొడి చెత్త వేరుగా తీసుకుంటున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా గ్రామాలలో 100% టాక్సును వసూలు చేసినందుకు కార్యదర్శులను అభినందించారు. ప్రజలు సకాలంలో టాక్సీలను చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. అనంతరం కోనాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవనం, పల్లె ప్రకృతి వనం,సెగ్రిగేశన్ షేడ్, నర్సరీ సందర్శించి గ్రామంలో పచ్చదనం, పారిశుద్ధ్యం బాగుందని కితాబిచ్చారు. జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామానికి తొలిసారిగా వచ్చిన జిల్లా పంచాయతీ అధికారికి రాష్ట్ర టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాషబోయిన ప్రభావతి, మండల పంచాయతీ అధికారి లక్ష్మీనర్సింలు, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్‌లు ఉన్నారు.

స్పీడ్ డ్రం ద్వారా విత్తనాలు చల్లే పద్ధతి అలవర్చుకోవాలి

నవతెలంగాణ-టేక్మాల్



స్పీడ్ డ్రమ్ము ద్వారా విత్తనాలు వెదజల్లే పద్ధతిని అలవర్చుకోవాలని శంకరంపేట ఏడీఏ రాంప్రసాద్ అన్నారు. శనివారం ఏక్లాస్ పూర్ గ్రామంలో రైతు రాజు పొలాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించిన అనంతరం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. వేసిన వరి క్షేత్రాన్ని పరిశీలించి ఈ పద్ధతిలో విత్తన మోతాదు 10 కిలోల అవసరముంటుందని, దీని ద్వారా విత్తన ఖర్చు తగ్గుతుందన్నారు. కూలీల సమస్య ను అధిగమించవచ్చన్నారు. సరైన సమయంలో పంటను విత్తు కోవచ్చని, వారం పది రోజులు ముందుగానే పంట కోతకు వస్తుందన్నారు. అనంతరం ఇతర వరి క్షేత్రాలను పరిశీలించి వరిలో కాండం తొలుచు పురుగు వాతావరణంలో ఆకస్మిక మార్పులు, రెండు సీజనల్ పంటల మధ్య విరామం లేకపోవడం, వానకాలం నుంచి యాసంగి సీజన్ వరకు పురుగుల బెడద వల్ల వరి తెగులు సోకడానికి ప్రధాన కారణమన్నారు. ఒక సీజన్‌కు మరో సీజన్‌కు కనీసం ఒక నెల విరామం ఇవ్వాల్సిన అవసరకుందన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో భాగంగా శనివారం జరుగుతున్న మ్యాచ్‌ను ఎమ్మెల్యే మదన్ రెడ్డి టాస్ వేసి బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. అయితే టోర్నమెంట్‌ను సందర్శించేందుకు వచ్చిన ఎమ్మెల్యే మదన్ రెడ్డిని నిర్వాహకులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హబీబ్ ఖాన్, నాయకులు చంద్రశేఖర్, పంబల బిక్షపతి, కుమ్మరి నాగేష్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు దావూద్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు అంకితభావంతో చదివి గొప్ప వ్యక్తులుగా ఎదగాలి

జూనియర్ సివిల్ జడ్జి అనిత

నవతెలంగాణ-నర్సాపూర్



విద్యార్థులు అంకితభావంతో చదివి గొప్ప వ్యక్తులుగా తయారు కావాలని నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అనిత అన్నారు. శనివారం నర్సాపూర్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామ సమీపంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి అనిత మాట్లాడుతూ. భారత రాజ్యాంగం ప్రవేశపెట్టిన చట్టాలపై ప్రతి విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు గొప్ప గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. గొప్ప వ్యక్తులుగా తయారై పాఠశాలకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. తమకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే 100 డయల్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ సత్యనారాయణ, న్యాయవాదులు సంధ్యారాణి, ప్రకాష్, సుధాకర్, తదితరులు ఉన్నారు.

తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ గ్రామ శివారులోని శ్రీ తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలలో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి దంపతులు శనివారం పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాంపేట మండలంలోని అతిపెద్ద జాతర అని ఈ జాతరకు వేల మంది భక్తులు వచ్చి తమ మొక్కులు చెల్లించుకుంటారన్నారు. కోరిన కోరికలు తీర్చే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్, ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, సర్పంచుల పోరం అధ్యక్షుడు అమర సేనారెడ్డి, చల్మెడ సర్పంచ్ నరసింహారెడ్డి, నందిగామ సర్పంచి లద్ద ప్రీతి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ బిజ్జ సంపత్, టీఆర్ఎస్ నాయకులు వెంకటాపూర్ దయాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంఘవిద్రోహశక్తులపై చట్టపరమైన చర్యలు



నవతెలంగాణ-టేక్మాల్ : సంఘవిద్రోహశక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అల్లాదుర్గం సీఐ జార్జ్ అన్నారు. శనివారం సాలోజ్ పల్లి గ్రామంలో కార్డన్ సెర్చ్‌ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అల్లాదుర్గం సీఐ జార్జ్ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుంచి గ్రామంలో నిర్బంధ తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని 16 ద్విచక్ర వాహనాలు ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ జార్జ్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలు కొనుగోలు చేయవద్దని, అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దని గ్రామాలలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు లింగం, సత్యనారాయణ, బాలరాజు, ప్రవీణ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

వరిలో మోగి పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి


మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



వరి పంటకు కాండం తొలుచు పురుగు (మోగి పురుగు)ల నివారణ కోసం రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మనోహరాబాద్ మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ రైతులకు సూచించారు శనివారం మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో వరి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా వరి పంటలో కాండము తొలుచు పురుగు(మోగి పురుగు)ను గుర్తించారు. మోగి పురుగు ఉద్రిక్తత తగ్గించడం కొరకు కాట్రప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లోరంట్ర నిల్లిప్రోల్ 60 మిల్లీలీటర్లు ఎకరానికి 200 లీటర్ల నీటి లో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సచిన్, రైతులు సత్యనారాయణ, శ్రీశైలం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహిళా సమైక్య నిర్మాణ స్థలం



నవతెలంగాణ-మెదక్ రూరల్ : రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఇచ్చిన హామీ మేరకు మెదక్ జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించినందుకు జిల్లా సమాఖ్య సమావేశంలో తీర్మానం ద్వారా మంత్రి, కలెక్టర్, అదనపు కలెక్టర్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం అదనపు కలెక్టర్ రమేష్ జిల్లా సమాఖ్య కార్యవర్గం కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షులు నవనీత, కార్యదర్శి లక్ష్మి నర్సమ్మ, ఉపాధ్యక్షురాలు అనిత, సహాయ కార్యదర్శి తులసి, డీపీఎంలు మోహన్, సురేష్, వినోద్ జిల్లా సమాఖ్య సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేద కుటుంబానికి జెడ్పీటీసీ మహేశ్ గుప్తా ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సాపూర్



మండల కేంద్రమైన శివంపేట పట్టణానికి చెందిన లస్కర్ పోచమ్మ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతపడుతున్నారనన్న విషయం తెలుసుకున్న శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా శనివారం తన వంతు సాయంగా రూ. 10 వేలను పోచమ్మ కుటుంబానికి అందజేశారు. శివంపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి జెడ్పీటీసీ మహేష్ గుప్తా పోచమ్మ కుటుంబానికి నగదును అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పోచ గౌడ్, కొండల్, జ్యోతి సింహ, బీఆర్ఎస్ నాయకులు గౌరీ శంకర్, అశోక్, రవి నాయక్, శ్రీనివాస్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

ఆర్చరీ స్వర్ణ పథకాల విజేతకు ఘన సన్మానం

నవతెలంగాణ-బెజ్జంకి



జాతీయ మిని అండర్-14, ఓపెన్-9 ఆర్చరీ విభాగాల్లో మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన బండి స్నిగ్ధ మూడు స్వర్ణ పథకాలు సాధించాడు. శనివారం గ్రామంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వర్ణ పథకం సాధించిన విద్యార్థి స్నిగ్ధను సర్పంచ్ పెంటమీదీ శ్రీనివాస్, వార్డ్ సభ్యులు అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆర్చరీ విభాగంలో మూడు స్వర్ణ పథకాలు సాధించి జాతీయ స్థాయిలో గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం అభినందనీయమని సర్పంచ్ శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. పంచాయితీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4



సిద్దిపేట

ఆదివారం 29 జనవరి 2023

అటెండర్‌కు మూడు నెలల జీతం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం గట్లమల్యాల ప్రాథమిక పాఠశాలలో శనివారం పేరెంట్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత నిచ్చే అటెండర్ రజితకు మూడు నెలల జీతం అందించారు. పూర్తి స్థాయిలో జీతం అందించేందుకు మిగతావారు కూడా సోమవారం వరకు డబ్బులు ఇవ్వాలని సర్పంచ్ తిప్పని రమేష్ సూచించారు. పాఠశాలలో సమస్యలపై చర్చించారు. మిషన్ భగీరథ వాటర్, కరెంటు, వాటర్ ట్యాంక్ వర్క్ పూర్తి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులు

మాల మహానాడు జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు

నవతెలంగాణ-సిద్దిపేట రూరల్



సిద్దిపేట జిల్లాలో పౌర హక్కుల దినాన్ని నిర్వహించకుండా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలంగాణ మాల మహానాడు జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు కొదాది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 30న జిల్లాలోని ప్రతి మండలంలో ఏదో ఒక గ్రామంలో పౌర హక్కుల దినం నిర్వహించాలని, కాని ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల అది సాద్యం కావడం లేదన్నారు. పౌర హక్కుల దినం ముఖ్య ఉద్దేశం దళిత, గిరిజనుల వాడలను సందర్శించి, వివిధ సంస్థలు తెలుసుకొని ఏమైనా ఉంటే పరిష్కరించాలని, పోలీస్ అధికారులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, కాని అది జరగడం లేదన్నారు.

ఆటో డ్రైవర్‌కు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-బెజ్జంకి



2022 డిసెంబర్ 12న మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి పరారవుతున్న వాహనాన్ని చేదించి వివరాలు అందజేసిన ఆటో డ్రైవర్ కనగండ్ల సురేశ్‌ను శనివారం బెజ్జంకి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరాచారి శాలువా కప్పి ఆత్మీయ సన్మానం చేశారు. ప్రమాదంలో గాయపడిన బాధితుడికి సహకారం అందించడం అభినందనీయమని సురేశ్‌ను అభినందించారు. ఆటో డ్రైవర్ల యాదగిరి, రాజేశం, మనోజ్, శేఖర్ పాల్గొన్నారు.

ముదిరాజ్ మహిళ కమిటీ నూతన కార్యవర్గం



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రమైన నంగునూరులోని ముదిరాజ్ భవనంలో శనివారం ముదిరాజ్ మహిళా నూతన గ్రామ కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా జంగిటి రాజమణి, ఉపాధ్యక్షులుగా కొండిల్ల వనజ, ప్రధాన కార్యదర్శిగా సొప్పరి మంజుల, కార్యవర్గ సభ్యులుగా బీమరి లలిత, గుండబోయిన కవిత,గొడుగు భూలక్ష్మి, గౌరబోయిన మంజుల, బోనగిరి నరసవ్వ, కన్నారపు స్వప్న తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

నవతెలంగాణ-సిద్దిపేట



మున్సిపల్ సిబ్బంది గుండె రవి తమ్ముడు కమలేష్ వివాహ నిమిత్తం వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్ వారి సహాయంతో ఒక క్వింటాల్ బియ్యం ఇవ్వడం జరిగిందని వాసవి క్లబ్ డిస్టిక్ సర్వీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు ఊదర మణిదీప్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, కార్యదర్శి చకిలం రవి, పిఆర్ఓ అయిత శంకర్ , వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అరవపల్లి హరి కిరణ్, కార్యదర్శి చొక్కారపు శ్రీధర్, క్యాషియర్ ఉప్పలంచ భూమిరాజ్, ఇల్లెందుల నాగేందర్, జూలూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 5న సిద్దిపేట సిటిజన్స్ క్లబ్ఎన్నికలు

31న నామినేషన్ల స్వీకరణ

నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట సిటిజన్స్ క్లబ్ ఎన్నికలు ఫిబ్రవరి 5న నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్నికల ప్రధాన అధికారి విశ్వనాథ మల్లేశం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నూతన కమిటీ 2023-24 సంబంధించి ఎన్నికల కోసం ఈ నెల 31న నామినేషన్ల స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 1న మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు నామినేషన్ ఉపసంహరణ ఉంటుందన్నారు. ఫిబ్రవరి 5న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. పోలింగ్ అనంతరం సాయంత్రం 6 గంటల నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు. క్లబ్ సభ్యులందరూ ఓటింగ్‌లో విధిగా పాల్గొని తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని కోరారు. ఓటింగ్‌లో పాల్గొనే సభ్యులు తమ వెంట గుర్తింపు కార్డును తీసుకురావాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ విధిగా సహకరించాలని కోరారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మద్దూరు



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వెంకన్న కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరంలో మోడల్ స్కూల్లో ఆరో తరగతి 100 సీట్లకు ఏడో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థులు ఫిబ్రవరి 15వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు

మన ఊరు మనబడి పనులను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని రేబర్తి గ్రామంలో జరుగుతున్న మన ఊరు మనబడి కార్యక్రమంలో జరుగుతున్న డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, టాయిలెట్స్ నిర్మాణం పనులను మద్దూరు ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ శనివారం పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో జరుగుతున్న నిర్మాణం పనులను త్వరగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో కాంట్రాక్టర్లను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఈసీ పరశురాం, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రావణ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు

మృతురాలు కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్



మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన రాకం లక్ష్మి ఇటీవల మృతి చెందారు. శనివారం మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట శ్రీనివాస్ గౌడ్, ఏగొండ, చల్ల నాగరాజు, నర్సింలు, సుదర్శన్, హనుమంతు తదితరులున్నారు.

యథా యోగ .. తథా ఆరోగ్యం

జడ్పీ చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ

నవతెలంగాణ-సిద్దిపేట



ఇంతవరకు స్వచ్ఛ సిద్దిపేట, ఆరోగ్య సిద్దిపేట నినాదంగా పురోగమిస్తున్న మనం ఇప్పుడు సిద్దిపేట ప్రాంతాన్ని యోగా సిద్దిపేటగా మార్చడానికి అందరం కృషి చేయాలని జెడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణశర్మ కోరారు. రథసప్తమి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం కోమటి చెరువుపై జరిగిన వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వ్యాసమహర్షి యోగ సొసైటీ, సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగశిక్షకులు తోట సతీష్ తోట సంధ్యల నేతృత్వంలో సామూహిక సూర్య నమస్కారాలు, యోగ ఆసనాలు, ప్రాణయామం చేశారు. దాదాపు 200 మంది సాధకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మ, రాష్ట్ర వైద్య క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ సభ్యులు పాల సాయిరాం, సుడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి, వ్యాస మహర్షి యోగ సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అంజయ్య, రాష్ట్ర యోగా అధ్యయన పరిషత్ సభ్యులు తోట సతీష్ , సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, చిప్ప ప్రభాకర్, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, ప్రముఖ దంత వైద్యులు అరవింద్, యోగ సభ్యులు రాజ్ కుమార్, సురేష్, కవిత రావు, సాయి చంద్, లింగమూర్తి, వేణు, మంజుల సిద్దిపేట నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతాం

మేము ఎవరికి తొత్తులం కాదు

చాడ వెంకటరెడ్డి, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు

నవతెలంగాణ-గజ్వేల్



ప్రజల కోసం పనిచేయడం,ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడటమే సీపీఐ పార్టీ ప్రధాన ఎజెండా అని, సీపీఐ ఎవరికోసం తొత్తులుగా వ్యవహిరించదని సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం సీపీఐ గజ్వేల్ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం గజ్వేల్ పట్టణంలోని సత్య ఫంక్షన్ హాల్ లో సీపీఐ నాయకులు రామగళ్ల నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాల కాలంలో సామాన్య, పేద ప్రజల జీవన స్థితిగతులు అధ్వాన్నంగా తయారయ్యిందని, బీజేపీ ప్రభుత్వం పూర్తిగా బడా పెట్టుబడి దారులకు ఊడిగం చేస్తూ దేశ సంపదంతా వారికి కట్టబెడుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా అమ్మేస్తూ, దేశాన్ని అమ్మేస్తుందని మండి పడ్డారు. కులాల మధ్య,మతాల మధ్య చిచ్చులు పెడుతూ, మత విద్వేషాలు రెచ్చగొడుతూ, లౌకిక దేశాన్ని హిందూ దేశంగ మార్చాలని కుట్రలు చేస్తున్నారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ బీజేపీ పరిపాలన పూర్తిగా ప్రజా వ్యతిరేక పాలన అని, ప్రజలకిచ్చిన హామీలను పక్కన పెట్టి దేవుళ్ళ పేరుతో రాజకీయాలు చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. బీజేపీని ఓడించడానికి ప్రజాస్వామ్య, లౌకిక, ప్రజాతంత్ర, వామపక్ష శక్తులను ఏకం చేస్తామని, బీజేపీని గద్దె దించుతామని, ప్రజల బాగోగుల కోసం నిరంతరం ఉద్యమిస్తామని ఆయన తెలిపారు. సమావేశం అనంతరం సీపీఐ భావాలు నచ్చి కొంత మంది యువకులు పార్టీలో చేరగా వారికి చాడ వెంకటరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్, సీపీఐ నాయకులు భిక్షపతి, కృష్ణ, పిట్ల మల్లేశం, నర్సింహులు, కర్నాల చంద్రం, బెక్కంటి సంపత్, చిక్కుడు రాజు, కానుగుల భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

చలో రాయపోల్ విజయవంతం చేయాలి

మాష్టార్జీ ఆధ్వర్యంలో కళా ఉత్సవం

అంబేద్కర్ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకులు ఈశ్వర్

నవతెలంగాణ-జగదేవపూర్



దళిత కళామండలి వ్యవస్థాపకులు విశ్వజన కళామండలి అంతర్జాతీయ అధ్యక్షులు మాస్టర్‌జీ ఆధ్వర్యంలో రాయపోలు గ్రామంలో జరిగే కళ ఉత్సవాలను జయప్రదం చేయాలని అంబేద్కర్ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకులు హన్మద్రి ఈశ్వర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశ్వజన కళా మండలి ఏర్పాటు అయి 45 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యమాల ఖిల్లా రాయపోల్ గడ్డపై ఆదివారం కళా ఉత్సవం కార్యక్రమాన్ని విశ్వజన కళా మండలి జాతీయ అధ్యక్షుడు మష్టార్జీ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు వివిధ రకాల కళా ఉత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ముఖ్య అతిథిలుగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, దళిత బహుజన రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌లతో పాటు మేధావులు, కవులు, కళాకారులు హజరు అవుతారని చెప్పారు. జిల్లాలో అన్ని గ్రామాల నుంచి దళిత, బహుజన మేధావులు, కళాకారులు, ఉద్యమ నేతలు భారి సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్

అదనపు ప్రిన్సిపల్ జూనియార్ సివిల్ జడ్జి శ్రీమతి ప్రియాంక

నవతెలంగాణ-గజ్వేల్



జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని వచ్చేనెల ఫిబ్రవరి 11వ తేదీన గజ్వేల్ కోర్టు ఆవరణలో నిర్వహించనున్నట్లు అదనపు ప్రిన్సిపల్ జూనియార్ సివిల్ జడ్జి శ్రీమతి ప్రియాంక పేర్కొన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని పురష్కరించుకొని పోలీస్‌లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా మాట్లాడుతూ రాజీ పడదగ్గ కేసుల పరిష్కారం ద్వారా సత్వర సమన్యాయం కొరకు లోక్ అదాలత్ చక్కని వేదిక అని వారు అభివర్ణించారు. కావున కక్షిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోనేందుకు సంబంధిత అధికారులు కృషిచేసి ఎక్కువ మందికి న్యాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ కోర్టు పరిదిలో గల పోలీసులు మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహ్మాచారి, కోర్టు సిబ్బంది తతితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత





నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవ్‌పూర్ మండలంలో మృతి చెందిన ఇరువురు మృతుల కుటుంబాలకు శనివారం మండల రజక సంఘం తరపున అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మృతి చెందిన వడ్లకొండ నర్సయ్య కుటుంబ సభ్యులకు రూ.5000, అలిరాజపేట గ్రామంలో మృతి చెందిన రాచమల్ల మల్లయ్య కుటుంబ సభ్యులకు రూ.5000 అందజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ బాధిత రజక కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో రజక సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాచకొండ యాదగిరి, వడ్లకొండ శ్రీనివాస్, రాచమల్ల శ్రీనివాస్, సీతయ్య, రాచకొండ బాల్ నర్సయ్య, అక్కరాజు కనకయ్య, రాజయ్య, శ్రీనివాస్, మర్రిగడ్డ తిరుపతి, పరదేశి బిక్షపతి, అలిరాజపేట గ్రామ రజక సంఘం నాయకులు ఉపసర్పంచ్ రాచమల్ల రమేశ్, రాచమల్ల నారాయణ బాలయ్య కిష్టయ్య పాండు కిష్టయ్య, దర్గయ్య, గణేశ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన అక్కారం అనసూయ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం పాములపర్తి హెల్పింగ్ గ్రూప్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.8వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాములపర్తి హెల్పింగ్ గ్రూప్ సభ్యులు, గ్రామస్థులు, తదితరులున్నారు.

అంగరంగ వైభవంగా బాట లక్ష్మీ నరసింహా స్వామి కల్యాణం

హాజరైన ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని గణేష్ పల్లి గ్రామంలో గల శ్రీ బాట లక్ష్మీనరసింహా స్వామి శాంతి కల్యాణం మహెూత్సవం శనివారం అంగ రంగ వైభవంగా, కనుల విందుగా ఆలయ అర్చకులు మోహన్ పంతులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కల్యాణ మహెూత్సవాన్ని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మర్కుక్ జడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, ఎంపీటీసీ గోలి నరేందర్, గణేష్ పల్లి సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు, ఉపసర్పంచ్ పుట్ట మహేష్‌లు హాజరైన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్సీ, ఎఫ్డీసీ చైర్మన్‌ను, ప్రజాప్రతినిధులను శాలువతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ కొండ పాక మండలాధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, అంగడికి షాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, ఆలయ నిర్వాహకులు మధు పంతులు, సతీష్, మణి కుమార్, శ్రీధర్, ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, బీఆర్ఎస్,నాయకులు నర్సింలు, రామరాజు, చికోటి లక్ష్మణ్, నాగరాజు, కర్ణాకర్, సుదర్శన్ గౌడ్, రాముగౌడ్, కంది నరసిహ్మ చారి, లింగని నాగరాజు, మన్నె అంజనేయులు, పుట్ట జయరాములు, సత్యనారాయణ, కర్ణాకర్, స్వామి, తదితరులున్నారు.

ఆయిల్ పామ్ తోటతో రైతులకు లాభాలు అధికం

నవతెలంగాణ-జగదేవపూర్



ఆయిల్ పామ్ తోటలతో రైతులకు లాభాలు అధికంగా ఉంటాయని మండల వ్యయసాయ అధికారి వసంతరావు అన్నారు. మండల కేంద్రంలో గల రైతు శ్రీనివాస్ రెడ్డి నాటిన తోటను పరిశీలించారు. సాంప్రదాయ నూనె గింజలను కన్న ఆయిల్ పామ్ పంట నూనె దిగుబడి 4 నుంచి 5 రెట్లు అధికంగా ఉంటుందన్నారు. దీనిని సాగు చేయడం వలన 30 సంవత్సరాలు నిరంతర ఆదాయం ఉంటుంది అన్నారు. ఖర్చు కూడా చాలా తక్కువగా ఉంటుందన్నారు. కూలీల అవసరం కూడా పెద్దగా అవసరం ఉండదన్నారు. ఆయిల్ పామ్ సాగుచేసే రైతులకు మొదటి విడత 4 సంవత్సరాలు ప్రభుత్వం ఎకరాకు 4200 రూపాయల వరకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. అంతర పంటల సాగు కూడా చేసుకోవచ్చని అంతెలిపారు. రైతులు అందరూ కూడా అర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి రైతు తనకున్న భూమిలో ఎంతో కొంత ఆయిల్ పామ్ సాగుకు ప్రత్యేకత నివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, నెటాపియం డ్రిఫ్ కంపనీ ప్రతినిదులు, రైతులు ఉన్నారు.

కబ్జా చేసిన స్థలంలో మీ వాటా ఎంత

సేవ్ సిద్దిపేట పేరుతో ఉద్యమిస్తాం

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ, చెరువు శిఖం భూములను కబ్జా చేస్తున్న స్థలాల్లో మున్సిపల్, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌ల వాటా ఎంతో ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వానికి చెందిన స్థలాలను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అధికార పార్టీకి చెందిన నాయకులు యదేచ్ఛగా కబ్జాలు చేస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. ప్రభుత్వ భూములను, చెరువులను రక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. సిద్దిపేట పట్టణంలోని ఎర్ర చెరువు, నర్సాపూర్ చెరువు వద్ద బహిరంగంగా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువును మట్టితో పూడ్చి వేశారన్నారు. అట్టి స్థలంలో అపార్ట్మెంట్లు, విల్లాలు కట్టుకునేందుకు మున్సిపల్ అధికారులు అనుమతిని ఎలా ఇస్తారని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి అవినీతికి పాల్పడుతూ అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. పట్టణం విస్తరిస్తున్న సమయంలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఇదే అదునుగా భావించి ఇష్టానురీతిగా కబ్జాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ భూమిని సంరక్షించాలని డిమాండ్ చేశారు. మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్తామని సూచించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించకుంటే సేవ్ సిద్దిపేట పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఫయాజుద్దీన్, గయాజుద్దీన్, రాజేష్ తదితరు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-మద్దూరు

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రేబర్తి పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని లద్నూర్ గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు ఎరువు బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు ఎరువుల కొరత లేకుండా సీఎం కేసీఆర్ చూస్తున్నారన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి, వార్డు సభ్యులు బాలు, నాయకులు అన్నోజు భాస్కర్, మహేందర్ రెడ్డి, సొసైటీ అధికారి ఉపేందర్ , తదితరులు పాల్గొన్నారు

జమున అభినయనం అజరామరం

ప్రముఖ చిత్రకారులు రుస్తుం

నవతెలంగాణ-సిద్దిపేట



సినీ జగత్తులో అలనాటి మేటి హీరోయిన్ జమున మరణం సినిమా ప్రపంచంలో తీరనిలోటని ప్రముఖ చిత్రకారులు రుస్తుం అన్నారు. పుట్టిల్లు, గుండమ్మకథ మొదలు రెండువందల చిత్రాల్లో నటించి సత్యభామగా మరపురాని పాత్రలతో తెలుగు ప్రజల గుండెల్లో అభినయనంతో చెదరని ముద్రలు వేసి స్థిరస్థాయిగా నిలిచిన తార జమున అని ప్రముఖ చిత్రకారులు రుస్తుం అన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీం రుస్తుం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ గవర్నర్ తమిళ్ సైపై ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి మాట్లాడిన మాటలు సరికాదని, కౌశిక్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గాడి పల్లి అరుణారెడ్డి పోలీసులను కోరారు. శనివారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా ఆదేశాల మేరకు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు బొమ్మ గోని పద్మ, తోట స్వరూప, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, భాగ్యమ్మ, కార్యదర్శి విజయలక్ష్మి, శారద, కనకమ్మ పాల్గొన్నారు.

షర్మిలా పాదయాత్రను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నంగునూరు



వైయస్సార్ టీపీ అధినేత్రి షర్మిలా తలపెట్టిన మహాప్రజాపస్థాన పాదయాత్ర శనివారం ప్రారంభించడానికి సిద్ధమైన తరుణంలో వరంగల్ పోలీసు శాఖ వచ్చేనెల 2వ తేదీ నుంచి 18 తేదీ వరకు నిర్వహించుకొనుటకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చినందున జయప్రదం చేయాలని వైయస్సార్ టీపీ మండల కన్వీనర్ యం.డి.ఇమ్రాన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు చేపడుతున్న యాత్రకు లభిస్తున్న ఆదరణకు చూసి జీర్ణించుకోలేని అధికార బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం భౌతిక దాడులకు పాల్పడడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు, జియస్టీ పేరుతో దోపిడీ చేస్తూ పేదల ఉసూరుపోసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విధానాలను ప్రజల్లోకి వెళ్లి వివరిస్తే పాదయాత్రకు అవరోధాలు సృష్టించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా కార్యక్రమాలు నిర్వహించుకునే హక్కు ప్రతిఒక్కరికి ఉంటుందన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. ఈ సమావేశంలో కదారి సత్తిరెడ్డి, బడే అశోక్, వి. రాజిరెడ్డి, బదుగు సదానందం, బోజు రాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటకిషన్ రావు చిత్రపటానికి బీజేపీ ఘన నివాళులు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని గుగ్గిల్ల గ్రామంలో నిర్వహిస్తున్న నచ్చురాజు వెంకటకిషన్ రావు వర్ధంతి వేడుకలకు శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణ రెడ్డి, రాష్ట్రాధికార ప్రతినిధి రాణి రుద్రమ,సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మెంబర్ దరువు ఎల్లన్న హజరై రాష్ట్రాధికార ప్రతినిధి ఎన్వీ సుభాశ్‌తో కలిసి వెంకటకిషన్ రావు చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు పుర్మ సత్యనారాయణ రెడ్డి గృహన్ని బీజేపీ నాయకులు సందర్శించి మండల బీజేపీ శ్రేణులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ రెడ్డి, రాణి రుద్రమ, దరువు ఎల్లన్నను మండల బీజేపీ నాయకులు శాలువా కప్పి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.